# వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి

- సర్వసభ్య సమావేశంలో వైద్యుడు నాగరాజు నాయక్


మాట్లాడుతున్న ఎంపిపి గీతా రామ్మోహన్‌రెడ్డి


హాజరైన అధికారులు, ప్రతినిధులు

**పెనుకొండ, ఆగస్టు 26 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు 104 ద్వారా అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని గుట్టూరు ప్రాథమిక వైద్యశాల వైద్యుడు నాగరాజు నాయక్ అన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ఎంపిపి గీతా రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై నివేదికను వివరించారు. 104 ద్వారా అనేక పరీక్షలను నిర్వహిస్తున్నామని గ్రామాల్లో ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలన్నారు. ప్రాథమిక స్థాయిలో రోగాలను గుర్తించి వాటి నివార ణకు తగిన చికిత్స అందించవచ్చని నాగరాజునాయక్ అన్నారు. సచివాలయ సిబ్బంది వాలెంటీర్ల ద్వారా ప్రతి ఒక్కరికీ వివరించాల్సిన బాధ్యత తీసుకోవా లన్నారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ.. మూడు నెలలకు ఒకసారి జరిగే సమావేశానికి రావడానికి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ప్రతి సమావేశంలోనూ చెబుతున్న సమయపాలన పాటించడం లేదని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శివ శంకరప్ప, మండల వైస్ ఎంపిపి రామాంజినేయులు, పలు శాఖల అధికారులు, సర్పంచులు ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వానదేవుడా కర్షకులపై కరుణ చూపవా

**అగళి, ఆగస్టు 26 ప్రభాతవార్త :** ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయినప్పటి నుంచి ఇప్పటి వరకు రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది వర్షాలు అనుకూలించడంతో అధిక వర్షంతో ముఖ్యంగా వేరుశనగ పొద్దుతిరుగుడు, కంది, మిరప, రాగి లాంటి పంటలు సాగుచేసి రైతులు నష్టపోయారు. గత ఏడాది వర్షాలు భాగా అనుకూలించడంతో చెరువులు కలకలలాడాయి కానీ ఈ ఏడాది మరోమారు వర్షం జాడ కానరాకపోవడంతో ఖరీఫ్ సీజన్‌లో మామూలుగా సాగు చేసే వేరుశనగ పంటకు నీళ్ల లేక వాడిపోతున్నాయి. వేలాది ఎకరాల్లో వేరుశనగ పరిస్థితి ఈ విధంగా ఉంది. వర్షం కోసం అన్నదాత ఆత్రుతగా ఎదురు చూస్తున్నా ఆ ఊసే లేకుండా పోయింది. వర్షం రావాలని వాన దేవుడు కరుణించాలని రైతులు రకరకాలుగా పూజలు చేస్తున్నా ఫలించడం లేదు. రైతన్నలు ఆశగా ఆకాశం వైపు చూస్తున్నారు. అతి వృష్టి, అనావృష్టి వల్ల రైతులు నష్టపోతున్నారు. గత 40 రోజులుగా చినుకు కానరాకపోవడంతోసాగు చేసిన పంటలు రైతుల కళ్ల ముందే ఎండిపోతుంటే వాటిని తట్టుకోలేక కొంత మంది రైతులు అప్పులు చేసుకుంటున్నారు. అప్పులను కూడా తీర్చలేని పరిస్థితి. వేరుశనగ మొక్కల్లో ఒకటి రెండు కాయలు ఉంటే వాటిని తీసుకోవడానికి కూడా వర్షం రాకపోవడంతో కొంత మంది వేరుశనగ మొక్కలను నేలలోకే దున్నేస్తున్నారు. ఇప్పటికైనా వాన దేవుడు కరుణిస్తే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. లేని యెడల వ్యవసాయ శాఖ మరోమారు రైతన్నలకు పెద్ద ఎత్తున పరిహారాన్ని అందించి ఆదుకోవాల్సి ఉంది.

# ఘనంగా శని మహాత్ముని వార్షికోత్సవం


శనిమహాత్మున్ని అలంకరించిన దృశ్యం

**అగళి, ఆగస్టు 26 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అగళిలో వెలిసిన పురాతన శనిమహాత్ముని వార్షికోత్సవం శ్రావణ శనివారం రోజు ఘనంగా జరిగింది. శని మహాత్మునితో పాటు ఆంజినేయస్వామి, సీతారామాంజినేయ స్వామి, విఘ్నేశ్వర అయ్యప్ప సుబ్రహ్మణ్య స్వామి, తోటద ఈశ్వర, నవగ్రహాలు, సూర్యదేవాలయం ఈశ్వరుడు, వేంకటేశ్వర స్వామి, సీతారామాంజినేయస్వామిని కలిపి ఉత్సవాలను నిర్వహించారు. స్వామి మూల విరాట్‌లను వివిధ రకాల పూలతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రతి ఏడాది శ్రావణమాసం 2వ శనివారం రోజు శని మహాత్మ స్వామికి వైభవంగా ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ, అదే విధంగా ఈ ఏడాది కూడా ఉత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవానికి అగళి గ్రామం నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. భక్తులకు పెద్ద ఎత్తున ఆలయ మండలి వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహామంగళ హారతి, అభిషేకం మధ్యాహ్నం 1 గంటకు జరిగింది.

# వైభవంగా శ్రీవారి ప్రాకారోత్సవం

- శ్రీ లక్ష్మినరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు


శ్రీవారి ప్రాకారోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, ఆగస్టు 26 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్న హోబిళంలో వెలసిన శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం శ్రావణ శుద్ధ దశమి శనివారం సాయంత్రం శ్రీవారి ప్రాకారోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ పర్యవేక్షణలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చిన ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది దీపక్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి కోసం మున్సిపల్ కార్యాలయం ముట్టడి


తాగునీటి కోసం కార్యాలయాన్ని మహిళలు ముట్టడించిన దృశ్యం

**గుత్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త :** పట్టణంలోని సాయిబాబా థియేటర్ సమీపంలోని కాలనీ వాసులు తాగునీటి కోసం శనివారం మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. 20 రోజులకు పైగా తమ కాలనీకి నీరు రావడంలేదని తాము జీవనం ఎలా చేయాలంటూ వారు కమీషనర్ శ్రీనివాసులును నిలదీశారు. పన్నులు చెల్లిస్తున్నప్పటికి నీటిని సరఫరా చేయకపోవడంలో ఆంతర్యమేమిటని వారు ప్రశ్నించారు. మహిళల ఒత్తిడికి తుట్టుకోలేక కమీషనర్ పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ ఆజాద్ తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించి మహిళలకు నచ్చచెప్పేందుకు ప్రయత్నించారు. మహిళలు ససేమినా అనడంతో చివరికి మున్సిపల్ ఛైర్‌పర్సన్ వన్నూర్‌బీ భర్త పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా స్పందిస్తూ తక్షణం ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తామని త్వరితగతిన నీటి ఎద్దడి నివారణకు కృషిచేస్తామని హామి ఇచ్చారు. అయితే మహిళలు ప్రజాస్వామ్యయుతంగా అధికారులను ఆశ్రయిస్తే మున్సిపల్ అధికారులు పోలీసులను పిలవడం ఏమిటని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏదిమైన్నప్పటికి గుత్తి, గుతి ఆర్ఎస్‌లో తాగునీటి ఎద్దడి తీవ్రంగా నెల కొందన్నది వాస్తవం.

# ఘనంగా మదర్‌థెరిసా జయంతి వేడుకలు


మాట్లాడుతున్న ఆర్డీఓ రవీంద్ర

**గుంతకల్లు టౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త :** జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో మదర్ థెరిసా 114వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డీఓ రవీంద్ర ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవతో మహామనిషిగా వెలుగొందిన మానవమూర్తి మదర్‌థెరిసా అని కొనియాడారు. ఎన్ని కోట్ల ఆస్తులు సంపాదించుకున్నా పొందని సంతృప్తి సేవలో దొరుకుతుందని ఆమె గ్రహించారన్నారు. అందుకే ఎల్లలు దాటి సేవలు అందించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సామాజిక సేవలు అందించిన వారికి ఆయన అవార్డులు అందచేశారు. అంతకుముందు స్థానిక రేడియోస్టేషన్ వద్ద వున్న మదర్‌థెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్‌యాదవ్, ఉపాధ్యక్షులు గంగరాజు, జిల్లా గౌరవాధ్యక్షులు పిఎల్ రాధాకృష్ణ, జిల్లా కార్యదర్శి సుధాకర్, శివప్రియ ఫౌండేషన్ అధ్యక్షురాలు మనోప్రియ, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలి


వేరుశనగ పంటను పరిశీలిస్తున్న సిపిఐ నాయకులు

**గుంతకల్లు టౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్ అన్నారు. శనివారం రైతు సంఘం ఆధ్వర్యంలో మండలంలోని ములకలపెంట గ్రామంలో వేరుశనగ పంట పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి రాముడరాయల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ జిల్లాలో తక్కువ వర్షపాతం నమోదు కావడంతో వర్షాధార పంటలు పూర్తిగా ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి ప్రతి ఎకరాకు పంట నష్టపరిహారం కింద 10 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే పిచికారి మందులు 90 శాతం సబ్సిడీతో అందచేయాలని, రైతులు తీసుకున్న అన్ని రకాల రుణాలను మాఫీ చేయాలని కోరారు. ఇంత జరుగుతున్నా ఎమ్మెల్యేలు, మంత్రులు క్షేత్రస్థాయిలో వెళ్లకపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, రైతుసంఘం నియోజకవర్గం కార్యదర్శి రామాంజినేయులుయాదవ్, నాయకులు గోపినాథ్, గౌస్, కుళ్లాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

# మదర్‌థెరిసా జయంతి వేడుకలు


మదర్‌థెరిసా చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**గుత్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త :** పట్టణంలోని పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో శనివారం నోబెల్ బహుమతి గ్రహీత మదర్ థెరిసా 114వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వక్తలు మాట్లాడుతూ విదేశీయురాలైనప్పటికి భారతదేశంలో వున్న పేదరికాన్ని గుర్తించి తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు అబూబకర్, కార్యదర్శి రామ్మోహన్, అదనపు కార్యదర్శి కుళ్లాయిబాబు, వెంకటేష్, లక్ష్మినారాయణరెడ్డి, విజయలక్ష్మి, దుర్గమ్మ, కృపమ్మ, విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆహార శుభ్రత, కాలం చెల్లిన పదార్థాల గుర్తింపు ప్రధానం..!

- కిరాణి వ్యాపారులతో సమావేశంలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తస్లీమ్


అవగాహన కల్పిస్తున్న అనంతపురం జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తస్లీమ్

**ఉరవకొండ, ఆగస్టు 26 ప్రభాతవార్త :** ఆహార శుభ్రత, కాలం చెల్లిన పదార్థాల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అనంతపురం ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తస్లీమ్ సూచించారు. పట్టణంలోని స్థానిక వాసవీ కళ్యాణ మండపంలో శనివారం ఉరవకొండకు చెందిన కిరాణి (ప్రావిజనల్ స్టోర్స్) వ్యాపారులకు ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్, సర్టిఫికేషన్ ఫాస్ట్‌టాగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తస్లీమ్ మాట్లాడుతూ ఆహార శుభ్రత పాటించాలని, కాలం చెల్లిన పదార్థాలను గుర్తించి వాటిని ధ్వంసం చేయాల్సి ఉంటుందన్నారు. ఆహార పదార్థాలు నిల్వ చేయడంలో జాగ్రత్తలు పాటించి, నిల్వ చేసిన పదార్థాలు చెడిపోకుండా చూసుకోవాలన్నారు. హైజనిక్ పదార్థాలను గుర్తించాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ లైసెన్సు నిర్వహణపై అవగాహన కల్పించారు.

# శ్రీరామిరెడ్డి, సత్యసాయి కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- బైక్ ర్యాలీ, ధర్నా కార్యక్రమాల్లో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు


డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, ఆగస్టు 26 ప్రభాతవార్త :** శ్రీరామిరెడ్డి, సత్యసాయి మంచినీటి సరఫరా కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకోసం సమ్మెచేస్తున్న కార్మికులు శనివారం ఉదయం ఉరవకొండ పట్టణంలో నిరసన బైక్‌ర్యాలీ, తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నాకార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా జి.ఓబులు మాట్లాడుతూ శ్రీరామిరెడ్డి పథకం ద్వారా 800 గ్రామాలకు 600 మందికిపైగా కార్మికులు, సత్యసాయి పథకం ద్వారా 1,000 గ్రామాలకు 572 మంది కార్మికులు రేయింబవళ్ళు కష్టపడి తాగునీటిని సరఫరా చేస్తున్నారన్నారు. అయితే ప్రభుత్వం ఈ పథకాల నిర్వహణకు బడ్జెట్ మాత్రం కేటాయించలేదన్నారు. బిల్లుల గురించి ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపవద్దని ప్రభుత్వం మెమో కూడా జారీ చేసిందన్నారు. కార్మికులకు 5 నెలలుగా వేతనాలు లేవని, ఎప్పుడిస్తారో ఎలాఇస్తారోకూడా చెప్పలేనిపరిస్థితులు నెలకొన్నాయన్నారు. కార్మికులకు ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలన్న ఆలోచన లేకపోయినప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో గత్యంతరంలేక విధులు నిర్వర్తించలేని స్థితిలో స్కీంలో పనిచేసే కార్మికులందరూ ఆకలి బాధలతో నిరవధిక సమ్మె చేస్తున్నారన్నారు. కార్మికులకు పెండింగ్ జీతాలతోపాటు లీవ్ ఎన్‌క్యాష్‌మెంటు, బోనస్, సమాన పనికి సమాన వేతనం అందించాలని, గ్రాట్యూటీ, పీఎఫ్, ఈఎస్ఐ డబ్బుకట్టాలని డిమాండ్‌చేశారు. ధర్నాఅనంతరం డిప్యూటీ తహశీల్దార్ మునీంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎ.రంగారెడ్డి, సత్యసాయి పథకం కార్మికులు బాలక్రిష్ణ, మల్లికార్జున, చిన్న బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు గోవా గవర్నర్ పుట్టపర్తి రాక

**శ్రీసత్యసాయి జిల్లా, ఆగస్టు 26, ప్రభాతవార్త ప్రతినిధి:** గోవా గవర్నర్ పిఎస్.శ్రీధరన్ పిళ్లై సతీసమేతంగా పుట్టపర్తి ప్రశాంతి నిలయం విచ్చేస్తున్నట్లు సమాచార, పౌరసంబంధాల శాఖ అధికారులు తెలియజేశారు. ఆయన శనివారం ఉదయం కర్ణాటకలోని చిక్కబళ్ళాపూర్ పర్యటించి అక్కడి నుండి మధ్యాహ్నం 02:00 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి మధ్యాహ్నం 03:30 గంటలకు పుట్టపర్తి ప్రశాంతి నిలయం చేరుకుంటారన్నారు. ఇక్కడ జరిగే ఓనం వేడుకలలో పాల్గొని అనంతరం తిరిగి సాయంత్రం 05:00 గంటలకు బయలుదేరి వెళ్ళనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఆయన వెంట ఆయన సతీమణి రితా శ్రీధరన్‌తో పాటు మరికొంత మంది ఈ వేడుకలలో పాల్గొననున్నట్లు తెలియజేశారు.

# మిగిలిన ఇళ్లు లేని లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- జడ్పి సమావేశంలో కోరిన జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ ఏహెచ్ భాషా


సమావేశంలో మాట్లాడుతున్న జడ్పికోఆప్షన్ సభ్యులు డాక్టర్ భాషా

**గోరంట్ల, ఆగస్టు 26, ప్రభాతవార్త:** ఇళ్లు లేని నిరు పేద లబ్ధిదారులు ఇంకా మిగిఇ ఉన్నారని జగనన్న కాలనీలో మిగిలిన స్థలాలో ఇళ్ల స్థలాలు పేదలకు మంజూరు చేయాలని శనివారం అంతపురం జడ్పి కార్యాలయ ంలో జరిగిన సమావేశంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ ఏహెచ్ భాషా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీలలో దాదాపు 1200పైగా గృహాలను పునుకొండ నియోజకవర్గంలో శాసన సభ్యులు మాలగుండ్ల శంకరనారాయణ చేతుల మీదుగా పేదలకు మంజూరు చేయడం జరిగిందన్నారు. అయితే దాదాపు 90 శాతం వరకు నిర్మాణం పూర్తి చేసుకోని ప్రారంభం కవడానికి సిద్ధంగా ఉన్నాయని, అయినా గోరంట్లలో పేదలు మిగిలి పోతారని పేదల కోసం ఇంకా కొన్ని గృహ స్థలాలు కావాలని పేదలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకోని వెళుతున్నందువల్ల నిరుపేదల కోరకు ఇ ంకా కొన్ని గృహాలు స్థలాలు మంజూరు చేయలని కలెక్టర్‌ను విన్నమించారు. కలెక్టర్ తక్షణమే స్థలం పరిశీలించి అర్హులైన ఇళ్లు లేని లబ్దిదారులకు అందించడానికి తోందరలోనే చర్యలు తీసుకుంటామని హీమీ ఇచ్చారని తెలిపారు.

# మదర్ థెరిసా జీవితాన్ని అందరూ స్పూర్తిగా తీసుకోవాలి


మదర్ థెరిసా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**ధర్మవరం, ఆగస్టు 26, ప్రభాతవార్త:** మదర్ థెరిసా జీవితాన్ని అందరూ స్పూర్తిగా తీసకోవాలని విశ్వఆరతి పాఠశాల చైర్మన్ రిజ్వాన్ భాషా తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని విశ్వభారతి స్కూల్లో మదర్ తెరిసా 113వ జన్మదిన వేడుకలను శనివానం విద్యార్థులు, ఉపాధ్యాయులు నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం మదర్ తెరిసా చిత్రపటానికి ఊల మాల వేసి ఘనంగా నివాళులుల అర్పించారు. తదుపరి రిజ్వాన్ భాషా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సహాయం చేసే అలవాటును చేసుకోవాలని, మదర్ తెరాసా చేచ్చిన "ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న"అన్న వాటిని తప్పని సరిగా అమలు చేయాలని తెలిపారు. తదుపరి అధ్యాపకులు మదర్ తెరిసా జీవితాన్ని విద్యార్థులకు తెలియజేస్తూ, ఆమె సాధించిన ఘనతలను వివరింయారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జడ్పిసమావేశం నందు మండలంలోని సమస్యలను జడ్పి చైర్మన్, మంత్రికి విన్నపం



మంత్రికి వినతి అందిస్తున్న దృశ్యం, చైర్మన్‌కు సమస్యలను వివరిస్తున్న దృశ్యం

**అమరాపురం, ఆగస్టు 26, ప్రభాతవార్త:** అనంతపురం నందు జరిగిన జిల్లా పరిషత్ సర్వ సభ్యసమావేశం నందు మండలంలోని ప్రధాన సమస్యలను పరిష్కరించాలని జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మకు మరియు మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు వినతి అందించినట్లు అమరాపురం జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి తెలిపారు. అర్థాంతరంగా అగిన అంగ్వాడి కేంద్రాల భవణాల నిర్మాణం, ప్రాథమీక ఆరోగ్య కేంద్రానికి కోత్త 108 వాహణం, వాటర్ సెడ్ కింద జరిగిన పనులకు బిల్లులు మంజూరు, అమరాపురం నుండి విరుపజముద్రం వరకు అర్థాంతరంగా అగిపోయిన రోడ్డు పనులు అదేవిదంగా అమరాపురం నుండి పుల్లికుంట రోడ్డు సమస్యలను తదితర సమస్యలపై మంత్రికి మరియు చైర్మన్‌కు వినతి అందజేసి, ఈ సమస్యల సరిష్కారానికి కృషి చేయాలని విన్నవించినట్లు వారు తెలిపారు.

# పాదయాత్రతో పావగడ శ్రీశనేశ్వరస్వామి దర్శనానికి తరలిన గుండుమల


శ్రీశనీశ్వరస్వామి సన్నిదానికి కాలినడకతో పాదయాత్ర చేస్తున్న మాధ్యమిచ్చి గుండుమల తిప్పేస్వామి

**మడకశిర టౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త :** దైనందిన జీవనంలో శని, నవగ్రహ దోషాలు వైదొలగి సకల జనులు సుఖ సంతోషాతో తులనాడాలని ముక్తి మార్గం ప్రాప్తించాలని ఆకాంక్షిస్తూ గుండుమల తిప్పేస్వామి అనుయులతో కూడి శనివారం పాదయాత్రతో సరైన కర్ణాటక ప్రాంతంలో వెలసి అత్యంత ప్రాచూర్యం పొంది ఆధ్యాత్మికకేంద్రంగా విరాజిల్లుతూ పరిడవిల్లుతు వస్తున్న పావగడ శ్రీ శనీశ్వరున్ని దర్శనానికి తరలి వెళ్లారు. తొలుత పట్టణంలోని చంద్రమౌళేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం శ్రావణ మాసం రెండవ శనివారాన్ని పురస్కరించుకుని కాలి బాటన పావగడ వైపుకు పయం సాగించారు. కాలి బాటలో ఆద్యంతం నవగ్రహస్తోత్రాలు త్రికరణ శుద్దితో పటిస్తూ, గోవింద నామస్మరణలతో ఏకధాటిగా 18 కిలోమీటర్ల పయనం సాగించారు. పాదయాత్ర ద్వారా తరలి వచ్చిన భక్త జనంకు ఆలయ కమిటీ నిర్వాహకులు, ఆలయ అర్చకులు సాధారణంగా ఆలయంలోకి ఆహ్వానించిప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాదయాత్ర బృందం పావగడ శ్రీ శనీశ్వర స్వామి, శ్రీ సీతలాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. పాదయాత్రలో రిటైర్డు ఉద్యోగులు మల్లికార్జున, డాక్టరు కృష్ణమూర్తి, వాల్మీకి గంగాధర్, మనోహర్, లక్ష్మినారాయణ, జయకుమార్, కన్నా, బొమ్మయ్య, చంద్ర, ఉమాశంకర్, నల్లమల్లప్ప, తిమ్మరాజు, రామాంజి, నాగరాజు, వెంకటేష్, శ్రీగాయత్రి పాదయాత్ర బృందం సభ్యులతో పాటు వయో భేదం లేకుండా మహిళలు, చిన్నారులు, భక్త జనులు పాల్గొని భక్తి ప్రవత్తులు చాటుకున్నారు.

# యువగళం పాదయాత్రలో సవిత


పాదయాత్రలో సవిత


లోకేస్‌కు రాఖీ కడుతున్న సవిత

**పెనుకొండ, ఆగస్టు 26 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌తో పట్టిన యువగళం పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత శనివారం పాల్గొన్నారు. ఏలూరు జిల్లా నూజివీడులో కొనసాగుతున్న పాదయాత్రలో సవిత పాల్గొని నారా లోకేష్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

# కొంకల్లు ఆంజినేయస్వామికి ప్రత్యేక పూజలు


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**గుడిబండ, ఆగస్టు 26 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొంకల్లు గ్రామ పొలిమేరలో వెలసిన శ్రీ ఆంజినేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తుల కొంగు బంగారంగా పిలువబడే శ్రీ ఆంజినేయస్వామికి శ్రావణ మాసం సందర్భంగా కర్ణాటక రాష్ట్రంలోని శిరా, మధుగిరి, పావగడ, బెంగుళూరు, తుమకూరు, మైసూరు, మందలపల్లి, ఎస్.రాయపురం, కొంకల్లు, పూజారిపల్లి తదితర గుడిబండ మండలంలోని గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతో స్వామివారికి తమలపాకు పూజ నిర్వహించి ధూపదీప నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రాజ్‌కుమార్ కొంకల్లు శివన్న, సొసైటీ బోజన్న, వైస్ సర్పంచు శేఖర్ తదితరభక్తులు పాల్గొన్నారు.

# శ్రీరామిరెడ్డి నీటి సరఫరాను పునరుద్దరించండి- జడ్పిటిసి భూతరాజు


సమావేశంలో మాట్లాడుతున్న జడ్పిటిసి భూతరాజు

**గుడిబండ, ఆగస్టు 26 ప్రభాతవార్త :** శ్రీరామిరెడ్డి నీటి ప్రాజెక్టును పునరుద్దరించడానికి చర్యలు తీసుకోవాలని జడ్పిటిసి భూతరాజు అధికారులను కోరారు. ఈ సందర్భంగా శనివారం జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ.. శ్రీరామిరెడ్డి నీటి ప్రాజెక్టుకు సంబంధించి గత వారం రోజుల నుంచి మడకశిర నియోజకవర్గంలో నీటి సరఫరా నిలిచిపోయిందని, ఇందుకు కార్మికులు సమ్మె చేస్తుండడమే కారణమని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కళ్యాణదుర్గం పర్యటనకు వచ్చినప్పుడు సదరు కాంట్రాక్టర్ అయిన శివారెడ్డికి ఆరున్నర కోట్లు బిల్లులు చెల్లించారని అయినా సదరు గుత్తేదారు కార్మికులకు వేతనాలు సకాలంలో చెల్లించడం లేదని అందువల్ల శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులు ప్రతి రెండు మూడు నెలలకు ఒకసారి ఇలా నీటిని ఆపుతున్నారని దీని వల్ల నియోజకవర్గంలోని ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని కావున సంబంధిత శాఖ అధికారులు సదరు గుత్తేదారుపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇలాంటి గుత్తేదారుల వల్లప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని కావున సదరు గుత్తేదారుని తప్పించి వేరొకరికి ఆ పనిని అప్పజెప్పాలని అధికారులను కోరుతున్నామని అన్నారు.

# మండల సమస్యలపై గళం విప్పిన ఎంపీపీ


జడ్పి సమావేశంలో మాట్లాడుతున్న రొద్దం ఎంపీపీ చంద్రశేఖర్

**రొద్దం, ఆగస్టు 26, ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా సర్వసభ్య సమావేశంలో రొద్దం మండల సమస్యలపై తన గళం వినిపిస్తున్న ఎంపీపీ చంద్రశేఖర్. రొద్దం పిహెచ్‌సి హాస్పెటల్‌కు 2021 సంవత్సరంలో 20 పడకల హాస్పెటల్‌కు కోటి 75లక్షలు మంజూరు చేశారు. టెండర్లు అయి వర్కు మొదలు పెట్టారు. పునాదులు వేసి, పిల్లర్లు వేసి వర్కు నిలిపి వేయడం జరిగింది. ఎందుకు నిలిపి వేశారో తెలియజేయాలని డిఎంహెచ్ఓను నిలధీయడం జరిగింది. వెంటనే వర్కు మొదలు పెట్టి పనులు జరిగేలా చర్యలు చేపట్టాలని కోరడమైనది. అలాగే రొద్దం మండల కేంద్రంలో నిలిచిపోయిన ఎంజేపి బాలుర స్కూల్ బిల్డింగ్ 33కోట్లు రూపాయలు మంజూరై 2సంవత్సరాలు అయింది. అదికూడా పేనాదులు వేసి పిల్లర్లు వేసి నిలిపి వేశారు. ఎంజేపి స్కూల్‌లో దాదాపు 500 మంది దాకా చదువుతున్నారు. వారికి తగిన వసతులులేక చాలాఇబ్బందులు పడుతున్నారు. కావున వెంటనే స్కూల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరడమైనది.


# ఉచిత మెగా హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

- ఆర్య వైశ్వ సంఘం అధ్యక్షులు కలవల మురళీధర్


మాట్లాడుతున్న దృశ్యం

**ధర్మవరం, జూలై 26, ప్రభాతవార్త:** పట్టణంలోని తేరు బజారులో గల ఆర్య వైశ్య కోత్త సత్రంలో ఆదివారం ఆర్యవైశ్వ సంఘంము రోటరీ క్లబ్ ధర్మవరం ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్వ సంఘం అధ్యక్షులు కలవల మురళీధర్, కార్యదర్శి కాకుమాను విద్యాసాగర్, ట్రెజరర్ ఓ.వి.ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం కలవల మురళీధర్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం పట్టణ, గ్రామీణ ప్రాంతాల రపజలకు ఇది ఒక సదవకాశమని తెలిపారు. ప్రజలందరూ ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసేకోని ఆరోగ్యవంతులుగా ఉండలని వారు కోరారు.

# వైభవంగా శ్రీ శనీశ్వర స్వామికి నవగ్రహ శాంతి పూజలు


స్వామి వారికి పూజలు నిర్వహిస్తున్న నరసింహ బట్టర్

**అమరాపురం, ఆగస్టు 26, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అమరాపురం బస్టాండ్ ప్రాంతంలో వెలసిన శ్రీ శనీశ్వర స్వామి దేవాలయం నందు శనివారం ఉదయం సుప్రభాత సేవతో పాటు శ్రీ శనీశ్వర స్వామికి నవగ్రహ శాంతి పూజలు, భక్తులు తెచ్చిన పూలతో స్వామి వారిని ఆలంకరించి పూజలు ఆర్చకులు నరసింహ బట్టర్ ఆధ్వర్యంలో శ్రీ శనీశ్వర స్వామికి పూలతో అలంకరణ చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

